

## పాలపిట్ట సంరక్షణపై అవగాహన పోస్టర్‌ను విడుదల చేసిన ఎఫ్డిఓ

జన్నారం,అక్టోబర్ 18 (వుదయం విలేఖరి) తెలంగాణ రాష్ట్ర పక్షి పాలపిట్ట (ఇండియన్ రోలర్ ) సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గాను రూపొందించిన పోస్టర్లను జన్నారం అటవీ డివిజనల్ అధికారి ఎం. రామ్మోహన్ ఆదివారం రోజున ఆయన కార్యాలయంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎఫ్డిఓ మాట్లాడుతూ, అడవుల సంరక్షణ, వ్యవసాయ పంటలకు పురుగులందు అధిక పరిమాణంలో పంటల కాపాడటం వల్ల పాలపిట్టల సంఖ్య తగ్గిపోతోందని తెలిపారు. పాలపిట్ట మన పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, ప్రపంచాయి పంటలకు హాని చేసే కీటకాలను ఆహారంగా తీసుకోవడం ద్వారా రైతులకు కూడా మేలు చేస్తుందని పేర్కొన్నారు.

పాలపిట్టలను పట్టుకోవడం, వేటాడడం, బంధించడం, విక్రయించడం లేదా ఇతర విధాలుగా హింసించడం చట్టరీత్యా నేరమని, వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1972 ప్రకారం నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడమని హెచ్చరించారు. ప్రజలు పాలపిట్టలను, ఇతర వన్యప్రాణులను సంరక్షించాలని, వాటి ఆవాసాలను కాపాడాలని, ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జన్నారంతాళ్లపేట్ రేంజ్ అధికారులు ఎస్ కే.బాబా ఖాదర్ వలి, జి.వాణి,డిఆర్ఓ మమత,ఎఫ్ఎస్ఓ బి . శేఖర్,బీట్ అధికారులు బి రవి నాయక్,ఎండీ దామోదర్ ఉద్దీన్, కార్యాలయ సిబ్బంది ఎం. దమయంతి,షేక్ ఖాదర్ రహమాన్,సీనియర్ అసిస్టెంట్, ఎం.క్రాంతి కుమార్,జూనియర్ అసిస్టెంట్ వై.రమేష్ బాబు పాల్గొన్నారు.

## 21వ వార్డు దుర్గాదేవి ఉత్సవాల్లో పాల్గొన్న మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు.. అన్నప్రసాద వితరణలో పాల్గొన్న వేణారెడ్డి



సూర్యాపేట అక్టోబర్ 18 వుదయం ప్రతినిధి

సూర్యాపేట పట్టణంలోని 21వ వార్డులో తాకు రాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఈ ఉత్సవాల్లో భాగంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లికొప్పుల వేణారెడ్డిలి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీస్సులు పొందారు. అనంతరం ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లిఅన్నప్రసాద వితరణలి కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ.. శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, సూర్యాపేట నియోజకవర్గం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సమృద్ధి, అభివృద్ధితో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, భక్తులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాణిక్ ప్రభు మందిరంలో వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

- చిన్నారుల భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణ
- గంగా హారతి, అన్నప్రసాద వితరణలో పాల్గొన్న భక్తులు





పటాన్‌చెరు (వుదయం): పటాన్‌చెరులోని మాణిక్ ప్రభు మందిరంలో త్రిశూల్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా చిన్నారులచే నిర్వహించిన భరతనాట్యం, కూచిపూడి తదితర సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు గంగా హారతి, అన్నప్రసాద వితరణను నిర్వహించారు.దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్యం, కూచిపూడి తదితర సాంప్రదాయ నృత్యాలు కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. భారతీయ కళలు, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా చిన్నారులు తమ నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. చిన్నారుల ప్రతిభను చూసిన భక్తులు, స్థానికులు వారిని అభినందించారు.ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన గంగా హారతి భక్తులను ఆధ్యాత్మిక భావనలో ముంచెత్తింది. భక్తులు కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. దేవీ నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు, హారతితో మందిర ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.కార్యక్రమంలో భాగంగా భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు, చిన్నారులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అన్నప్రసాద వితరణ చేపట్టడం పట్ల భక్తులు నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో భక్తులు, చిన్నారులు, మహిళలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ, చిన్నారుల్లో భారతీయ సాంస్కృతిక కళలను ప్రోత్సహించేలా కార్యక్రమాలు ఏర్పాటు చేసిన త్రిశూల్ యువసేన నిర్వాహకులను వారు అభినందించారు. ఆధ్యాత్మికతతో పాటు సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ నిర్వహించిన ఈ ఉత్సవాలు భక్తుల్లో ఆనందోత్సాహాలను నింపాయి.

# కాంగ్రెస్ కు పాలన చేతకాకపోతే మాకు అప్పగించండి.

కరెంట్, నీళ్లు ఎలా ఇవ్వాలో చూపిస్తాం - మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సవాల్



సూర్యాపేట, అక్టోబర్ 18: వుదయం ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు, విద్యుత్ సంక్షోభంపై ఘాటుగా స్పందించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతకావట్లేదని, ఏం చేయాలో దిక్కుతోచక చేతులెత్తేస్తోందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు పాలన పట్టించుకోకుండా కేవలం స్కాములు, వాటాల కోసమే పనిచేస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలో కరువు పరిస్థితి స్పష్టంగా కనబడుతోందని, మన తెలంగాణ నీళ్లతోనే ఆంధ్ర లబ్ధి పొందుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు కృష్ణాలో మనం 18 టీఎంసీల నీళ్లు కూడా వాడలేదంటే ఈ ప్రభుత్వ అసమర్థత అర్థమవుతుందన్నారు. కన్నెపల్లి పంపు హౌస్ ఒక్కటి ఆన్ చేస్తే ప్రతీ చెరువు మత్తడి దునికేది, తెలంగాణ ప్రాజెక్టులన్నీ నిండుకుండలా ఉండేవని అన్నారు. గోదావరి నుండి 250 టీఎంసీలు ఎత్తుకునే వాళ్లమని, కేసీఆర్ హయాంలో తెలంగాణకు కరువు అనేదే లేకుండేనని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండేదని, కేవలం ఈ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే కరువు దాపురించిందని అన్నారు.

ఎల్నినో వస్తదని ఏడాది ముందు నుంచే నిపుణులు చెబుతున్నా, తెలిసి కూడా ఈ ప్రభుత్వం నిద్రావస్థలో ఉందని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో రెప్పపాటు కరెంట్ పోని రాష్ట్రంగా రికార్డు సృష్టించామని, నేడు కరెంట్, నీళ్ల కోసం జనం అల్లాడుతున్నారని అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ విషయంలో ప్రభుత్వం చెబుతున్నవన్నీ పచ్చి అబద్ధాలని, ప్రైవేట్ బొగ్గు కమిషన్లకు ఆశపడి సింగరేణిని బదనాం చేస్తున్నారని, ఉద్యోగులను బలిచేసే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.
"పదే పదే చెబుతున్నాం.. ఈ కరువుకు ఎల్నినో కారణం కాదు, ఈ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం. మీకు చేతకాకపోతే మాకు అప్పగించండి.. విద్యుత్, నీళ్లు ఎలా ఇవ్వొచ్చో చూపిస్తాం. మన రాష్ట్ర వనరులను దోచి పరాయి రాష్ట్రాన్ని బాగు చేసేందుకే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది. దీన్ని ఉద్యోగులు, అన్ని రంగాల ప్రజలు గమనిస్తున్నారు. మళ్లీ కేసీఆర్ రాగానే అన్నింటినీ ఎలా పునరుద్ధరించాలో మాకు తెలుసు" అని జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు.

## భవాని నగర్‌లో వైభవంగా దుర్గమ్మ నవరాత్రి వేడుకలు!

**కనకదుర్గ అవతారంలో అమ్మవారి దర్శనం.. 1,500 మందికి అన్నప్రసాద వితరణ**



మునగాల అక్టోబర్ 18 (వుదయం): మునగాల మండల కేంద్రంలోని భవాని నగర్‌లో దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తి పారవశ్యంతో, ఆధ్యాత్మిక శోభతో వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భవాని నగర్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద అమ్మవారు కనకదుర్గ అవతారంలో భక్తులకు దర్శనమివ్వడంతో భక్తులు పులకించిపోయారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలిరావడంతో ఆ ప్రాంతమంతా భక్తిమయంగా మారింది.

పట్టువస్త్రాల సమర్పణ.. ప్రత్యేక పూజలు

దేవీ నవరాత్రుల సందర్భంగా బెజవాడ గోవర్ధన్, నరసమ్మ దంపతుల ఆధ్వర్యంలో కనకదుర్గ అవతారంలో కొలువుదీరిన అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించి, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, పాడిపంటలతో గ్రామం సుభిక్షంగా వర్ధిల్లాలని ప్రార్థించారు. అమ్మవారి కృపతో ప్రజల జీవితాల్లో సంతోషం, శాంతి, సౌభాగ్యాలు నిండాలని ఆకాంక్షించారు.

1,500 మందికి అన్నప్రసాద వితరణ

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తి, సేవాభావానికి ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా సుమారు 1,500 మందికి అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. భక్తులకు అన్నప్రసాదం అందించి ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని సేవా స్ఫూర్తితో నిర్వహించారు. దేవీ నవరాత్రుల సందర్భంగా పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నల్లపాటి శ్రీనివాస్, వల్లంపాటి శ్రీనివాసరావు, దేవినేని వాసు, అశోక్, తాళ్లూరి రాము, గరపాకుల నాగరాజు, అనంతుల శ్రీనివాస్, మేడేపల్లి సతీష్‌తో పాటు భవాని నగర్ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి గ్రామ సర్పంచ్ ఆర్థిక సహాయం



విజయరాఘవాపురం గ్రామానికి చెందిన పస్తం తిరుపతమ్మ (భర్త: మల్సూర్) గారి పూరి గుడిసె ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదంలో కాలిపోవడంతో, బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు గ్రామ సర్పంచ్ సుంకర పిచ్చయ్య ముందుకు వచ్చారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ. 1,000 అందజేశారు.
ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కత్తి వెంకటేశ్వర్లు, బత్తిని లక్ష్మీనారాయణ, గోదేశి నాగేశ్వరరావు, స్థానిక వార్డు సభ్యుడు పస్తం రాములు, సోమపంగు శారద, గుండు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ రామ్ కుమార్ దంపతులకు ఘన సన్మానం

- యువత లక్ష్యంతో కష్టపడి
- చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి
- నరసింహుల గూడెంలో
- ఉద్యోగ సాధకులకు సత్కారం



మునగాల, అక్టోబర్ 18 (వుదయం): సూర్యాపేట జిల్లా మునగాల మండలం నరసింహుల గూడెం గ్రామానికి చెందిన కామల్ల రామ్ కుమార్, ప్రశాంతి దంపతులను గ్రామ సర్పంచ్ కుంచెం ఇందిరా నరసయ్య ఆధ్వర్యంలో వివేకానంద యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. గత ఆగస్టు 15న రాష్ట్రపతి సేవా పథకం అవార్డు అందుకోవడంతో పాటు ఎస్పీగా పదోన్నతి పొందిన రామ్ కుమార్‌ను గ్రామస్థులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా రామ్ కుమార్ మాట్లాడుతూ, 1991లో తొలిసారిగా ఎస్సైగా ఉద్యోగం సాధించానని తెలిపారు. గ్రామానికి చెందిన విద్యాసాగర్ రెడ్డి, ఆదిరెడ్డిలను స్ఫూర్తిగా తీసుకుని, వారి ఆదర్శాలతో ముందుకు సాగుతూ నేడు ఈ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల యువత పట్టుదలతో లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదవాలని, ఉన్నత ఉద్యోగాలు సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కృషి, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని యువతకు సూచించారు.అనంతరం గ్రామంలో వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువతను కూడా నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యార్థులు, యువతకు స్ఫూర్తినిచ్చేలా కార్యక్రమాన్ని నిర్వహించిన వివేకానంద యూత్ సభ్యులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సీతారాములు, మాజీ సర్పంచ్ కొండారెడ్డి, సీఐ ప్రతాప లింగం, ఎస్సై సంజీవరెడ్డి, న్యాయవాది ఉయ్యాల నరసయ్య, మాజీ ఎంపీటీసీ అయిద్య, జిల్లా కమిటీ సభ్యురాలు విజయలక్ష్మి, గణేష్‌తో పాటు గ్రామ పెద్దలు, యువత, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ బతుకమ్మ పాటల పోటీలో సత్తా చాటిన మహిళా కళాకారులు



జన్నారం,అక్టోబర్ 18 (వుదయం విలేఖరి) తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను బహుజన చైతన్యంతో మేళవించి పాడిన పాటలకు గుర్తింపు లభించిందని, ఇటీవల నిర్వహించిన బీసీ బతుకమ్మ పాటల పోటీల్లో ప్రముఖ కళాకారిణులు పెరం ఆలేఖ్య మరియు పోచాల సరస్వతి అద్భుత ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుచుకున్నారని, బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు కోడూరి చంద్రయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వీరు పాడిన బతుకమ్మ పాటలు కేవలం పండుగ పాటలుగా మాత్రమే కాకుండా, బీసీ సమాజపు బతుకులను, కష్టాలను, ఆత్మగౌరవ పోరాటాన్ని కళ్లకు కట్టినట్లు చూపించాయన్నారు.పెరం ఆలేఖ్య పాటలో బీసీ మహిళల శ్రమ,వారి బతుకుల్లోని ఆనందం,బాధలను హృద్యంగా వర్ణించగా,పోచాల సరస్వతి పాటలో వంద కులాల బీసీల ఐక్యత, "మన జెండా మనమే ఎగరేద్దాం" అనే చైతన్యపు నినాదం మార్మోగింది."జై బీసీ ఉయ్యాలో, జై బహుజన్ ఉయ్యాలో" అనే వారి నినాదం నేడు ప్రతి బీసీ గడపలో వినిపిస్తోందని, వారి గొంతులో తెలంగాణ మట్టి వాసన, బహుజన ఆకాంక్ష కలిసి ఉన్నాయని నిర్వాహకులు కొనియాడారు.ఈ సందర్భంగా పలు బీసీ సంఘాల నాయకులు వారిని అభినందించారు. బతుకమ్మను కేవలం పూల పండుగలా కాకుండా, బీసీల ఆత్మగౌరవ పండుగగా మార్చిన ఘనత ఈ కళాకారిణులదే అని వారు పేర్కొన్నారు.



## అమరావతి ఎలక్ట్రానిక్స్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు

కోదాడ అక్టోబర్ 18(వుదయం)

కోదాడ మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామంలో ఉన్న స్థానిక అమరావతి ఎలక్ట్రానిక్స్‌లో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉద్యోగులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అనంతరావు, సీఈఓ కారల్ బోస్‌తో పాటు ఉద్యోగులు రమణ, మంజుల, సుకన్య, ఉమ, మౌనిక, ఇందిర, జ్యోతి, జానీ తదితరులు పాల్గొన్నారు.

## కెమిస్ట్రీ వెంకటేశ్వరరావు కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పరామర్శ



కోదాడ అక్టోబర్ 18(వుదయం)

పట్టణానికి చెందిన ఖ.=.=. డిగ్రీ కళాశాల విశ్రాంత రసాయన శాస్త్ర అధ్యాపకులు కెమిస్ట్రీ వెంకటేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని నయానగర్‌లో చండీ హోమం



కోదాడ అక్టోబర్ 18(వుదయం) కోదాడ పట్టణ పరిధిలోని నయానగర్‌లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా చండీ హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రకృతి వైపరీత్యాలు, ఎల్‌నినో ప్రభావం తొలగిపోయి సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతాంగంతో పాటు ప్రజలంతా ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ హోమంలో 20 మందికి పైగా దంపతులు పీటలపై కూర్చొని వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు, కాలనీవాసులు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రూ.20కే ఆరు ఇడ్లీలు.. మహిళకు బీజేపీ సన్మానం



కోదాడ అక్టోబర్ 18(వుదయం)

కోదాడ 16వ వార్డుకు చెందిన చీడ సుభద్ర తక్కువ ధరకే నాణ్యమైన ఇడ్లీలు అందిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆమె కృషిని గుర్తించిన బీజేపీ నాయకులు ఆదివారం సన్మానించి భారతమాత చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రవాస్ కన్వీనర్ జల్లా జనార్ధన్ రావు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దసరా పండుగను ప్రశాంతంగా, సంతోషంగా జరుపుకోవాలి - జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్

**ప్రజల భద్రతకు పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ**
**- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు**




సూర్యాపేట అక్టోబర్ 18 వుదయం ప్రతినిధి
సూర్యాపేట జిల్లా ప్రజలందరూ దసరా పండుగను సంతోషంగా, ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ సూచించారు.శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం నుండి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు.
పండుగ వేళ ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని, ఇతరుల మనోభావాలను దెబ్బతీయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.
బెట్టింగ్ లు, జూదం, గొడవలు, తగాదాలకు దూరంగా ఉండాలని, పండుగలను సంప్రదాయబద్ధంగా, సోదరభావంతో జరుపుకోవాలని కోరారు.
దసరా సెలవుల్లో దూర ప్రాంతాలకు వెళ్లే వారు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని హెచ్చరించారు.
ఎక్కువ రోజులు ఇంటికి తాళం వేసి వెళ్లే వారు విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఇంటి భద్రత కోసం సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.
పండుగ కోసం స్వగ్రామాలకు వచ్చే యువత గ్రామాల్లో శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని, ఎలాంటి గొడవలకు తావివ్వకూడదని సూచించారు.తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, ప్రమాదకర ప్రాంతాల్లో ఆడుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.
శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించి దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు.
అత్యవసర సమయంలో సంప్రదించండి:
డయల్ - 112
సూర్యాపేట జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్: 8712686026, 8712686057లి
లేదా సమీప పోలీస్ స్టేషన్ ను సంప్రదించండి.

# జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన ఎం.ఎస్.ఆర్. సెంట్రల్ స్కూల్ విద్యార్థిని

**అండర్-14 బాలికల 600 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం - బి. సాత్వికకు ప్రశంసల వెల్లువ**




సూర్యాపేట అక్టోబర్ 18వుదయం ప్రతినిధి
పంజాబ్ రాష్ట్రం పాటియాలాలోని సుశీలాదేవి పబ్లిక్ స్కూల్ లో అక్టోబర్ 15 నుండి 20 వరకు జరుగుతున్న జాతీయ సి.బి.ఎస్.ఈ. అథ్లెటిక్స్ మీట్ 2026లో చివ్వెంల మండలం ఎం.ఎస్.ఆర్. సెంట్రల్ స్కూల్ లో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని కుమారి బి.సాత్విక అండర్-14 బాలికల 600 మీటర్ల పరుగు పందెంలో 1.42 సెకన్లలో మొదటి స్థానం సాధించి గోల్డ్ మెడల్ సాధించింది.
జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని కుమారి బి. సాత్వికను మరియు ఫిజికల్ డైరెక్టర్ తూము హనుమంతరావు ని ఎం.ఎస్.ఆర్. సెంట్రల్ స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీరాజం, కరస్పాండెంట్ శ్రీనివాస్, చైర్మన్ కొల్లు మధుసూధనరావు మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు అభినందించారు.

# మధ్యప్రదేశ్ లో తెలంగాణ మహిళల బతుకమ్మ సంబురాలు





**జాతీయ రహదారి 44 పై గణేష్ గంజి పట్టణంలో సద్దుల బతుకమ్మ వేడుకలు - ఆకట్టుకున్న తెలంగాణ సంస్కృతి**

సియోని (మధ్యప్రదేశ్):
సద్దుల బతుకమ్మ సందర్భంగా మధ్యప్రదేశ్ లో తెలంగాణ మహిళలు జరిపిన బతుకమ్మ ఆట అందరినీ ఉత్సాహపరిచింది.
ఆదివారం అయోధ్య, కాశీ పుణ్యయాత్రలు ముగించుకొని తిరిగి వస్తున్న తెలంగాణ యాత్రికులు మార్గమధ్యంలో జాతీయ రహదారి 44 పై మధ్యప్రదేశ్ లోని సియోని జిల్లా గణేష్ గంజి పట్టణంలో బతుకమ్మ ఆట ఆడారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ ఆటలో మహిళలతో పాటు పురుషులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. భారతీయ సంస్కృతిని చాటేలా జరిగిన ఈ వేడుకను అనేక మంది ప్రయాణికులు, స్థానికులు తిలకించి అభినందించారు.
ఈ కార్యక్రమంలో హోటల్ గుప్తా ఫ్యామిలీ రెస్టారెంట్ యజమాని వినయ్ గుప్తాతో పాటు తెలంగాణ బీజేపీ టీచర్స్ సెల్ కో-కన్వీనర్ తీకుళ్ళ సాయిరెడ్డి, నవోదయ విద్యా సంస్థల అధినేత, ట్రస్మా రాష్ట్ర కార్యదర్శి మారం లింగారెడ్డి, పగడాల ఉపేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, యారగాని లక్ష్మయ్య, వెంకటరెడ్డి, రాపోలు రవి, నర్సింహారెడ్డి, యాదగిరిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మధ్యప్రదేశ్ నడిబొడ్డున తెలంగాణ బతుకమ్మ సంబురాలు అందరినీ ఆకట్టుకున్నాయి.



# భక్తిశ్రద్ధలతో కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు

**అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన వ రాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

మునగాల, అక్టోబర్ 18 (వుదయం): మునగాల మండలం నారాయణగూడెం గ్రామంలో విజయదశమి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పూజలు, అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



వట్టిపల్లి అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి) మండల పరిధిలోని పోతులబొగుడ గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు బతుకమ్మ వేడుకలను మహిళలు, యువతులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు మాజీ విద్య కమిటీ చైర్మన మాడే వీరన్న దంపతులు పాల్గొన్నారు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పాటలు పాడుతూ, బతుకమ్మల చుట్టూ ఆడిపాడుతూ సందడి చేశారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# వట్టిపల్లి మండల పరిధిలోని పలు గ్రామాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..



వట్టిపల్లి అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి) మండల పరిధిలోని పలు గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతికగా నిలిచి బతుకమ్మ సంబరాల్లో చివరి రోజు అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ సద్దుల బతుకమ్మ పెద్ద బతుకమ్మ. సద్దుల బతుకమ్మను తంగేడు గునుగు బంతి చామంతి వంటి రకరకాల పకృతి సిద్ధమైన ఔషధ గుణాలున్న పూలతో గౌరమ్మను కొలుస్తూ కోణాకారంలో అందమైన బతుకమ్మలను తీర్చిదిద్దుతారు. మహిళలు కొత్త బట్టలు ధరించి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ కేరింతలతో నృత్యాలు చేస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు ఆయా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**- తన నివాసంలో బతుకమ్మను పేర్చిన మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాధి కుటుంబ సభ్యులు, 44వ వార్డు కౌన్సిలర్ గుణగంటి హేమతో కలిసి సంబరాలు - ఆడపడుచులకు శుభాకాంక్షలు**



సూర్యాపేట అక్టోబర్ 18 వుదయం ప్రతినిధి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్యాది తన నివాసంలో ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.
శనివారం తన ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మను పేర్చారు. వివిధ రకాల పూలతో పేర్చిన బతుకమ్మ చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతూ ఆనందోత్సాహాల మధ్య వేడుకలను జరుపుకున్నారు.
ఈ కార్యక్రమంలో 44వ వార్డు కౌన్సిలర్ గునగంటి హేమ ప్రత్యేకంగా పాల్గొన్నారు. చైర్ పర్సన్ తో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్యాలు మాట్లాడుతూ.. తెలంగాణ ఆడపడుచులందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ పండుగ మహిళల్లో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తుందని, తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెబుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా, సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ప్రకృతిలో లభించే పూలతో బతుకమ్మను పేర్చడం వల్ల పర్యావరణానికి మేలు చేకూరుతుందని, మన సంస్కృతిని భావి తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ వేడుకల్లో కుటుంబ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పటాన్చెరులో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు..

- ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో సాకి చెరువు కట్టపై పూల పండుగకు జనసంద్రం..
- వేలాదిగా తరలివచ్చిన మహిళలు.. జానపద గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో మార్మోగిన సాకి చెరువు కట్ట
- ప్రత్యేక ఆకర్షణగా రచ్చ రవి బృందం ప్రదర్శనలు.. విజేతలకు రూ.50 వేల నగదు బహుమతులు, పట్టు చీరల ప్రదానం..



పటాన్చెరు (వుదయం):తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు పటాన్చెరులో అంబరాన్నంటాయి. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే తెలంగాణ ఆడపడుచుల అపురూప పండుగకు సాకి చెరువు కట్ట వేదికగా నిలిచింది. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన బతుకమ్మ సంబరాలు పూల సోయగాలు, జానపద గీతాలు, మహిళల కోలాహలం మధ్య కన్నుల పండువగా సాగాయి. వేలాదిమంది మహిళలు రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను తీసుకొని తరలిరావడంతో సాకి చెరువు కట్ట తెలంగాణ సంస్కృతి వైభవానికి నిలువుటద్దంగా మారింది.సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమైన వేడుకలు రాత్రి 11 గంటల వరకు ఆరు గంటలపాటు నిర్విరామంగా కొనసాగాయి. ప్రముఖ జానపద, సంగీత గాయకుల బృందాలు ఆలపించిన బతుకమ్మ పాటలకు మహిళలు లయబద్ధంగా నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. సంప్రదాయ పూల పండుగకు ఆధునిక సాంస్కృతిక హంగులు తోడవడంతో వేడుకల ప్రాంగణం ఆనందోత్సాహాలతో నిండిపోయింది.

**ప్రకృతిని పూజించే అపురూప పండుగ బతుకమ్మ**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలో ప్రకృతిని ప్రేమిస్తూ, పూలను పూజించే అరుదైన పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి, మన సంస్కృతి సంప్రదాయాల గొప్పతనానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.పటాన్చెరు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు, ఆదరణ, సహకారంతో వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించడం తనకు ఎంతో గర్వకారణమని తెలిపారు. ముఖ్యంగా పటాన్చెరు పట్టణ ప్రజలు తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలను జీవితాంతం మరువలేనని, ప్రజలకు తమ కుటుంబం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని భావోద్వేగంగా పేర్కొన్నారు.గత 15 సంవత్సరాలుగా బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తూ ప్రజల సంతోషాల్లో భాగస్వాములవుతున్నామని, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే సంకల్పంతో ఇలాంటి వేడుకలను కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

**రచ్చ రవి బృందం ప్రదర్శనలతో సందడే సందడి**

ప్రముఖ నటుడు, హాస్య కళాకారుడు రచ్చ రవి నేతృత్వంలోని బృందం నిర్వహించిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. వినోదభరిత ప్రదర్శనలు, కళాకారుల సందడి ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. కాజిపల్లి భరత్ అధ్వర్యంలో బతుకమ్మ పాటలు, జానపద సంగీతం, కళాకారుల ప్రదర్శనలతో సాకి చెరువు పరిసరాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

**విజేతలకు రూ.50 వేల నగదు బహుమతులు.. పట్టు చీరల పంపిణీ**

సంప్రదాయబద్ధంగా, సృజనాత్మకంగా బతుకమ్మలను అలంకరించి తీసుకొచ్చిన మహిళలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఉత్తమ బతుకమ్మల పోటీలు నిర్వహించారు. విజేతలకు మొత్తం రూ.50 వేల నగదు బహుమతులతో పాటు పట్టు చీరలను అందజేశారు.
- ప్రథమ బహుమతి: రూ.20,000 నగదు, పట్టు చీర.- ద్వితీయ బహుమతి: రూ.15,000 నగదు, పట్టు చీర.- తృతీయ బహుమతి: రూ.10,000 నగదు, పట్టు చీర.- 15 మంది మహిళలకు: కన్సోలేషన్ బహుమతులతో పాటు పట్టు చీరలు.
విజేతలకు బహుమతులు అందజేయడంతో మహిళల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. బతుకమ్మ పండుగలో మహిళల భాగస్వామ్యాన్ని, సంప్రదాయ కళల పట్ల వారికున్న ఆసక్తిని ప్రోత్సహించేలా ఈ కార్యక్రమం సాగింది.మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు
వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, ఆయన కుమార్తె, కోడలు, మనుమరాళ్లు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి అందరిలో ఉత్సాహాన్ని నింపారు. ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యులు సైతం సంప్రదాయ వేడుకల్లో భాగస్వాములు కావడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.

**తెలంగాణ సంస్కృతికి సాకి చెరువు కట్ట వేదిక**పూల పరిమళాలు, బతుకమ్మ పాటల మాధుర్యం, మహిళల సంప్రదాయ నృత్యాలు, జానపద కళాకారుల ప్రదర్శనలతో సాకి చెరువు కట్ట పండుగ శోభను సంతరించుకుంది. పటాన్చెరు పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళలు, ఇతర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సద్దుల బతుకమ్మ వేడుకలతో పటాన్చెరు మరోసారి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పింది. ప్రజలతో మమేకమవుతూ, వారి ఆనందాల్లో భాగస్వాములవుతూ నిర్వహించిన ఈ పూల పండుగ సాకి చెరువు కట్టపై చిరస్మరణీయమైన సంబరంగా నిలిచింది.

# దమ్మన్నపేటలో అట్టహాసంగా సద్దుల బతుకమ్మ వేడుకలు





ధర్మపురి/దమ్మన్నపేట,అక్టోబర్ 18(వుదయం ప్రతినిధి):
ధర్మపురి మండలంలోని దమ్మ న్నపేట గ్రామంలో పూల పండుగ సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా,ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగాయి.తెలంగాణ సాంస్కృతిక ఆత్మకు ప్రతీక అయిన బతుక మ్మ వేడుకల్లో గ్రామ మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.గ్రామంలో పండుగ వాతావరణంతొమ్మిది రోజుల పాటు వివిధ రకాల పూలతో పూజలందుకున్న గౌరమ్మను సద్దుల బతుకమ్మ రోజున మరింత ప్రత్యేకంగా అలంకరిం చారు. గ్రామంలోని మహిళలం దరూ తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలతో పేర్చిన అందమైన బతుకమ్మల ను ఇంటి ముందు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. సాయంత్రం వేళ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా మహిళలు సంప్రదాయ వస్త్రధారణతో, బతుకమ్మలతో ఊరేగింపుగా వేదిక వద్దకు చేరుకున్నారు.కోలాటాలు, పాటలతో మార్మోగిన ప్రాంగణంగౌరమ్మ గౌరమ్మ ఉయ్యాలో బంగారు గౌరమ్మ ఉయ్యాలో అంటూ మహిళలు పాడిన బతుకమ్మ పాటలు, చప్పట్లతో దమ్మన్నపేట గ్రామం మార్మోగింది. సాంప్రదాయ బతుకమ్మ ఆటలు ఆడుతూ, కోలాటాలతో మహిళలు సందడి చేశారు. పల్లెటూరి సంస్కృతి, అన్నా చెల్లెళ్ల అనుబంధాన్ని చాటే ఈ వేడుకల్లో గ్రామ ప్రజలందరూ ఉత్సాహంగా పాలుపంచుకు న్నారు. చెరువులో సద్దుల నిమజ్జనంవేడుకల ముగింపులో భాగంగా మహిళలందరూ భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను గ్రామ సమీపంలోని జలవన రుల వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. మంగళవాయి ద్యాల నడుమ పూలతో పూజలందుకున్న సద్దులను నీటిలో నిమజ్జనం చేశారు. బతుకమ్మ పండుగ ద్వారా ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో,
సిరిసంపదలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా గ్రామస్తులు ఆకాం క్షించారు. వేడుకల అనంతరం సద్దుల ప్రసాదాలను అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు,యువజన సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ధర్మపురిలో అంబరాన్నంటిన బతు కమ్మ సంబరాలు

- పూలతో గౌరమ్మను కొలిచే సంప్రదాయం తెలంగాణ ప్రత్యేకం
- బతుకమ్మ బతుకమ్మ వెళ్లి రావమ్మా అంటూ బతుకమ్మకు విడ్కోలు పలికిన మహిళలు







ధర్మపురి అక్టోబర్18(వుదయం విలేకరి): బతుకునిచ్చే బతుకమ్మ వెళ్లి రావమ్మా అంటూ చివరి రోజైన ఆదివారం బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటా యి.తొమ్మిది రోజులు వివిధ రూపా లలో ఆడి పాడిన బతుకమ్మ సంబరా లు గౌరమ్మను పూజిస్తూ సాగిన సంబ రాలు తెలంగాణ సంప్రదాయం సంస్కృ తికి చిహ్నంగా ప్రతీ ఇంటా కొలువై పూలతో పూజిస్తూ కొలిచే సంస్కృతి ఒక తెలంగాణకే ప్రత్యేకం. ప్రపంచంలో ఎక్కడా ఇటువంటి సంస్కృతి కనబ డక,తెలంగాణ అంటేనే బతుకమ్మ అనే విధంగా ఆదివారం సాయంత్రం నుండి ప్రారంభమైన వేడుకల్లో మహిళలు అలుపులేకుండా ఆడి పాడారు. సా యంత్రం నుండే మహిళలు నూతన వస్త్రలతో అందంగా ముస్తాబై బతు కమ్మను కోలాటలతో,డిజె పాటలతో ఆడి పడుతూ స్థానిక నంది చౌక్ నుండి శ్రీలక్ష్మి నరసింహ దేవస్థానం వరకు సాగి అక్కడ ఆడిపాడారు. అనంతరం గోదావరి నది వద్ద ఆడిపాడా రు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వేముల. నాగలక్ష్మి మాట్లాడుతూ తెలం గాణ పండుగ బతుకమ్మ చివరి రోజు రకరకాల పూలతో పెద్ద బతుక మ్మను పేర్చి గౌరమ్మకు తొమ్మిది రకాల పిండి వంటలు నైవేద్యంగా సమర్పిస్తారు.మహి ళలు బతుకమ్మ ఆడిపాడి గోదా వరిలో నిమార్జన చేసి,వాయినా లు ఇచ్చిపుచుకుంటారని తెలి పారు. బతుకమ్మ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా సిఐ రాం నరసింహా రెడ్డి పర్యవేక్షణ లో ఎస్ఐ లు సధాకర్,రవీందర్ , పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పాట్లను చేశారు. బతుకమ్మ నిమర్జన పురస్కరించుకుని మున్సిపల్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు, లైటింగ్,గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశారు.

